క్లుప్తంగా

ఘనంగా గ్రామ దేవతల జాతర


పళ్లాలమ్మ అమ్మవారు


కొత్తమ్మ అమ్మవారు

ఉప్పలగుప్తం: మండలంలోని ఎస్.కొత్తపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న గ్రామ దేవతలు కొత్తమ్మ, పళ్లాలమ్మ అమ్మవార్ల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవార్లకు ప్రత్యేక కుంకుమ పూజలు చేసి అనంతరం నైవేద్యాలు చెల్లించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను ప్రత్యేకంగా పూల మాలలతో అలంకరించారు. అనంతరం గరగ నృత్యాలతో అమ్మవార్లకు గ్రామోత్సవం జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఘనంగా రుద్రహోమం


వీరేశ్వరస్వామి ఆలయంలో రుద్రహోమం నిర్వహిస్తున్న పండితులు

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అర్చకస్వామి పేటేటి శ్యామల కుమార్ ఆధ్వర్యంలో పలువురు పండితులచే ఆదివారం పరమశివుని జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని రుద్ర హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవచనం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పండితులు నాగాభట్ల రామ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పలవురు పండితులచే గంగలకుర్రు గ్రామానికి చెందిన జయంతి సుబ్రహ్మణ్యం దంపతులు స్వామివారికి లక్ష బిల్వార్చన నిర్వహించారు.

చెక్‌పోస్టుల్లో తనిఖీలు


పోలేకుర్రు వై.జంక్షన్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తున్న జాయింట్ కమిషనర్ నాగలక్ష్మి

తాళ్లరేవు: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో మంగళగిరి జాయింట్ కమిషనర్ టి.నాగలక్ష్మి మండల పరిధిలోని పోలేకుర్రు వై.జంక్షన్, సుంకరపాలెం చెక్‌పోస్టులను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా చెక్ పోస్టుల వద్ద వాహనాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట మంగళగిరి హెడ్‌క్వార్టర్స్ ఏఈఎస్ టి.సత్యనారాయణ, కాకినాడ ఎస్ఈబీ ఏఈఎస్ ఏఎస్ దొర, చెక్ పోస్టు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


నూతనంగా ఎన్నికైన అమలాపురం నియోజకవర్గ యాదవ సంఘం సభ్యులు

అల్లవరం: అమలాపురం నియోజకవర్గం యాదవ సంఘ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా కైలా సుబ్రహ్మణ్యం, సోమాని వెంకటరమణలు ఎన్నికయ్యారు. గోడిలంకలో ఆదివారం జరిగిన అమలాపురం నియోజకవర్గ స్థాయి యాదవ కమిటీలో మూడు మండలాలకు చెందిన యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా గాలి శ్రీధర్, సంయుక్త కార్యదర్శిగా రామచంద్రరావు, కోశాధికారిగా గాలి సుబ్రహ్మణ్యం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాజోలు, ముమ్మిడివరం తాలుకా యదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లకు చేరుకున్న ఈవీఎంలు


ఈవీఎంలను భద్రపరిచి స్ట్రాంగ్ రూమ్ తలుపులకు సీలు వేసిన రెవెన్యూ, పోలీసు అధికారులు

అమలాపురం టౌన్: అమలాపురం నియోజకవర్గానికి సంబంధించి సార్వత్రిక ఎన్నికల కోసం ఈవీఎంలు పట్టణానికి ఆదివారం చేరుకున్నాయి. వాటిని రెవెన్యూ, పోలీసు అధికారులు, వివిధ పార్టీల నాయకుల సమక్షంలో స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. అమలాపురం తహసీల్దార్ కనకరాజు, పట్టణ సీఐ కె.క్రిస్టోఫర్ తదితరుల ఆధ్వర్యంలో ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచి తలుపులకు సీలు వేశారు.


యానాం వికాస్‌కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మల్లాడి కృష్ణారావు


అమలాపురం గడియారం స్తంభం సెంటరులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మంత్రి విశ్వరూప్


యానాం పాతబస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్


గోడి గ్రామంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం


ఎస్.కొత్తపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి విశ్వరూప్


జయంతి ఉత్సవాల్లో పిల్లలతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎంపీ చింతా అనురాధ


ముమ్మిడివరంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ తదితరులు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు

అమలాపురం టౌన్: భారత రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో అందరూ నడవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని అమలాపురం పట్టణంలోని గడియారం స్తంభం, గాంధీనగర్, మద్దాలవారిపేట, సాయమ్మ పేట తదితర ప్రాంతాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు మంత్రి విశ్వరూప్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి, వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని బులినాని, మున్సిపల్ కౌన్సిలర్లు నాగారపు వెంకటేశ్వరరావు, కొల్లాటి దుర్గా బాయి, జిల్లా దళిత ఐక్య వేదిక చైర్మన్ డీబీ లోక్, కన్వీనర్ జంగా బాబూరావు, కార్యదర్శి మెండు రమేష్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణుమూర్తి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మంగళంపల్లి అంజి బాబు, మున్సిపల్ కౌన్సిల్ పార్టీ విప్ బండారు సత్యనారాయణ, పట్టణ గృహ సారథుల కన్వీనర్ ఈతకోట శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఔనత్యాన్ని చాటింది జగనే

ఉప్పలగుప్తం: విజయవాడ నడిబొడ్డున డా.బి.ఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటుచేసి అంబేడ్కర్ ఔనత్యాన్ని చాటింది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్.కొత్తపల్లి గ్రామంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు, రాష్ట్ర కార్యదర్శి బొడ్డుబుజ్జి, మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజు, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుమూడి కొండబాబు, గెడ్డం సురేష్‌బాబు, కుంచే చిన్ని, కొంకి బాలకృష్ణ, వెంకట బాబ్జి, పెయ్యల రమణ, ఏఎంసీ డైరెక్టర్ చప్పిడి దుర్గారావు, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు యనమదల పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా అంబేడ్కర్ జయంతి

అమలాపురం రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారని, చరిత్రలో ఏ నాయకుడికి ఈ స్థాయిలో జయంతులు జరగవని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. రూరల్ మండలం భట్నవిల్లి మంత్రి స్వగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో విశ్వరూప్ మాట్లాడారు. అంబేడ్కర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని నెలకొల్పిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సమావేశంలో పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సంసాని చంద్రశేఖర్(నాని), మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, కరికల కర్ణ భక్తుల కార్పొరేషన్ డైరెక్టర్ కర్రెళ్ల రమేష్ బాబు, కౌన్సిలర్ చిట్టూరి పెదబాబు, కుడుపూడి భారత్ భూషణం, తిరుకోటి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

ముమ్మిడివరం: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ముమ్మిడివరం పోలమ్మ చెరువు వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయాలను ఆందరూ అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కోలా గంగా భవానీ, జెడ్పీటీసీ సభ్యుడు కుడిపూడి శంకరరావు, నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకుడు పితాని బాలకృష్ణ, పెన్మత్స చిట్టిరాజు, పెయ్యల చిట్టిబాబు, కాశి బాలమునికుమారి, కోలా బాబ్జీ పాల్గొన్నారు.

అమలాపురం టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని 30 వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ది అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ మార్గ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పలు వ్యాపార సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాంబర్ అధ్యక్షుడు బోణం సత్యవరప్రసాద్, చాంబర్ ముఖ్య సలహాదారు నల్లా పవన్‌కుమార్, కోశాధికారి దొమ్మేటి సాయిబాబు, వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: మండలంలోని కేశనకుర్రులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోర్త రాణి మిరియం జ్యోతి అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కరవాకలంకలో జెడ్పీటీసీ సభ్యుడు ముదునూరి సతీష్‌రాజు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఐ.పోలవరం జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

తాళ్లరేవు: మండలంలోని జి.వేమవరంలో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, పితాని బాలకృష్ణ, మాలమహానాడు గౌరవాధ్యక్షుడు పండు అశోక్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. అలాగే తాళ్లరేవు అంబేడ్కర్ భవన్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి ఎండీయూడబ్ల్యూ అధ్యక్షుడు పెయ్యల రమేష్, ఏఎంసీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాలలో దళిత నాయకులు రెడ్డి రెడ్డిబాబు, రెడ్డి గిరిబాబు, వడ్డి ఏడుకొండలు, దడాల జగదీశ్వరరావు, దడాల సువర్ణలత, విప్పర్తి శ్రీను, తాడి షణ్ముఖరాజు, టేకుమూడి ఈశ్వరరావు, తాడి షణ్ముఖరాజు తదితరులు పాల్గొన్నారు.

యానాం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతోత్సవాలను ఆదివారం యానాం నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాతబస్టాండ్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గోపాల్‌నగర్‌లో అంబేడ్కర్ విజ్ఞాన్‌భవన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి స్థానిక నాయకులు నివాళులర్పించారు.

అంబేడ్కర్‌కు మల్లాడి ఘన నివాళి

యానాం: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక వికాస్‌కాలనీలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక పాతబస్టాండ్‌లో అంబేడ్కర్ విగ్రహానికి సైతం ఆయన పూల మాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.


ఐ.పోలవరం జెడ్పీ పాఠశాలలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు


జి.వేమవరంలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న పండు అశోక్‌కుమార్


కోడూరుపాడు సెంటర్లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి

అల్లవరం: భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ పాటు పడాలని రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. కోడూరుపాడు సెంటర్లో ఆదివారం నిర్వహించిన బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలకు మంత్రి విశ్వరూప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి మంత్రి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మొగళ్లమూరు, శిరగట్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీ అనురాధ పూలమాల వేసి నివాళులర్పించారు. గోడిలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, పి. గన్నవరం పార్టీ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీను, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు సాధనాల వెంకటరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పరమట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో బీసీలకు పెద్దపీట


శెట్టిబలిజల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పితాని బాలకృష్ణ

ముమ్మిడివరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో బీసీలకు పెద్ద పీట వేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్ సీపీ నాయకుడు పితాని బాలకృష్ణ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ బాలయోగి కాలువ గట్టు, రామాపురం, ఐ.పోలవరం మండలం కేశనకుర్రు శివారు పేర్రాజు చెరువులో ఆదివారం శెట్టిబలిజల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారన్నారు. ఉభయ గోదావరి జిల్లాలో రెండు ఎంపీ సీట్లు, నాలుగు ఎమ్మెల్యే సీట్లు శెట్టిబలిజలకు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు శెట్టిబలిజ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విగ్రహ పునఃప్రతిష్ఠాపన

తాళ్లరేవు: మండల కేంద్రమైన తాళ్లరేవు గాంధీనగర్‌లోని కోదండ రామాలయంలో స్వామివారి విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. విగ్రహ పునఃప్రతిష్ఠాపన కోసం ఆదివారం స్వామి, అమ్మవార్ల విగ్రహాలను భక్తులు ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. బ్రహ్మశ్రీ ఏలూరిపాటి ప్రభాకర్ శర్మ బృందంచే తొలిరోజు గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, గోపూజ, యాగశాల ప్రవేశం, వాస్తు మండపారాధన, శాంతి కలశారాధన తదితర పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం 8.26 గంటలకు కోదండ రాముని విగ్రహ ప్రతిష్ఠ, అనంతరం మహా పూర్ణాహుతి, అన్న సమారాధన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

టీడీపీ, జనసేనల నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక


మంత్రి విశ్వరూప్ సమక్షంలో జనసేన పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న మండేల గోపి

అమలాపురం రూరల్: చిందాడగరువు, ఎ.వేమవరం గ్రామాల నుంచి టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. పట్టణంలోని యెండూరి కన్వెన్షన్ హాలులో ఆదివారం సాయంత్రం జరిగిన పార్టీ కాపుల సమ్మేళన సభలో మంత్రి పినిపే విశ్వరూప్, పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి, రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు సమక్షంలో చిందాడగరువుకు చెందిన జనసేన నాయకుడు మండేల గోపి వైఎస్సార్ సీపీలో చేరారు. ఆయనకు మంత్రి విశ్వరూప్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఎ.వేమవరం గ్రామానికి చెందిన నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఆనందరావు సమక్షంలో టీడీపీలో చేరిన కట్టా వెంకటేష్ మనసు మార్చుకుని ఆదివారం మంత్రి విశ్వరూప్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

వైఎస్సార్ సీపీకి 'కాపు' కాస్తాం


ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కాపు నేతలు

ముమ్మిడివరం: కాపులలో ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న తలంపుతో వినూత్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి కాపులు అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఏడిద చక్రపాణిరావు సూచించారు. ముమ్మిడివరం మండలం ఠాణేల్లంకలో జగతా పద్మనాభం స్వగృహ ఆవరణలో ఆదివారం జరిగిన వైఎస్సార్ సీపీ కాపుల ఆత్మీయ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి టికెట్ల కేటాయింపులో కాపులకు సముచిత స్థానం కల్పించారన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ ఇవ్వని విధంగా ఏకంగా కాపులకు 32 ఎమ్మెల్యే సీట్లు, 5 ఎంపీ సీట్లు ఇచ్చారన్నారు. ఆయన చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామరక్షగా నిలుస్తున్నాయన్నారు. వైఎస్సార్ సీపీలో ఉన్న కాపులంతా ఐకమత్యంతో ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాపు నాయకులు గోదశి నాగేశ్వరరావు, కళకంశెట్టి రామ్మూర్తి నాయుడు, దూళిపూడి బాబి, ఏడిద సుబ్బు, రాయపురెడ్డి జానకీరామయ్య, కోలా బాబ్జి, ఏలూరి ఆదినారాయణ, సుంకర నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు నిలిచిపోయాయి


విలేకరులతో మాట్లాడుతున్న ఏఐఏడీఎంకే నేత అన్బళగన్

యానాం: బీజేపీ, ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీల ఎన్డీయే కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందని, పుదుచ్చేరిలోని నాలుగు రీజియన్లలోనూ ప్రజా సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని అన్నాడీఎంకే రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎ.అన్బళగన్ విమర్శించారు. ఆదివారం యానాం జీవీఎస్ రెసిడెన్సీలో పుదుచ్చేరి లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్న అన్నాడీఎంకే అభ్యర్థి జి.తమిళవేందన్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రేషన్ షాపులు మూసేయడంతో నిరుపేదలకు సైతం సబ్సిడీ బియ్యం అందడం లేదన్నారు. రేషన్ షాపులు లేని ఏకైక రాష్ట్రం పుదుచ్చేరియేనని విమర్శించారు. అదేవిధంగా విద్యాహక్కు చట్టం సైతం అమలు చేయడం లేదని ఆరోపించారు. పుదుచ్చేరిలోని ఏడు మెడికల్ కళాశాలల్లో 50 శాతం సీట్లను ప్రభుత్వ కోటాలో నింపాల్సి ఉన్నా అది అమలు కావడం లేదన్నారు. గంజాయి తదితర డ్రగ్స్ బహిరంగంగా అమ్మకాలు సాగిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో అన్నాడీఎంకే యానాం అధ్యక్షుడు మంచాల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేశనకుర్రులో ఇంటింటా ప్రచారం


కేశనకుర్రులో ఎన్నికల ప్రచారం చేస్తున్న మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు

ఐ.పోలవరం: ఎన్నికల్లో కేవలం ఓట్లు దండుకోవడానికే టీడీపీ అధినేత చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల పేరుతో మేనిఫెస్టో విడుదల చేశారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు అన్నారు. మండలంలోని కేశనకుర్రు పంచాయతీ పరిధి గౌడ స్ట్రీట్‌లో ఆదివారం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఇంటింటికీ మేలు చేసిన ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ పిన్నంరాజు బాబ్జిరాజు, చెల్లి మల్లిబాబు, మెకా రవి, మట్టా శివ, కాశి పరివాజ్ కుమార్, మట్టా చిట్టిబాబు, వనచర్ల దత్తుడు, ఎంఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జగనే మళ్లీ సీఎం కావాలి

ఐ.పోలవరం: రాష్ట్రంలో పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని కేశనకుర్రు పంచాయతీ పరిధి పేర్రాజు చెరువు వద్ద నిర్వహించిన శెట్టిబలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశంలో పితాని బాలకృష్ణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు మళ్లీ వైఎస్సార్ సీపీనే గెలిపించుకోవడం ద్వారా భవిష్యత్‌లో మరిన్ని పథకాలను పొందగలుగుతారన్నారు. టీడీపీ, జనసేన నాయకులు మళ్లీ అబద్ధపు హామీలతో మోసం చేసేందుకు వస్తున్నారని, ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో పలువురు శెట్టిబలిజ పెద్దలు పాల్గొన్నారు.


ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు, పితాని బాలకృష్ణ

ప్రజాదరణ చూసి ఓర్వలేక దాడులు


ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

అల్లవరం: బస్సు యాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక టీడీపీ, జనసేన కార్యకర్తలు దాడి చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టిస్తుందన్న భయంతో చంద్రబాబు కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 151 సీట్లు కంటే ఎక్కువ సీట్లు వైఎస్సార్ సీపీ సాధిస్తుందన్నారు. ఎన్ని కూటమిలు కలిసి వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

సీఎం జగన్‌పై దాడి హేయం

తాళ్లరేవు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడి హేయమని వైఎస్సార్ సీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా బస్సు యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్షాలు ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడుతున్నాయని, వీటిని ఎంత మాత్రం సహించబోమని జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి శామ్యూల్‌సాగర్, పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్, దున్నా జనార్దనరావు, అంకాడి అంజిబాబు, ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కాశి లక్ష్మణస్వామి, ఆకుల వెంకటేశ్వర్లు తదితరులు హెచ్చరించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రేవు మల్లీశ్వరి, వెంటపల్లి వాసంతి, మోకా మధు, యర్రంనీడి అప్పారావు, మాసా శ్రీను, అరదాడి అన్నవరం, కొపనాతి నాగరాజు, మట్టపర్తి లోవరాజు, పంపన రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకట్, కర్రితాతీలు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దాడి


కాశి బాలమునికుమారి

ముమ్మిడివరం: వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ దాడులకు తెగబడుతోందని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కాశి బాలమునికుమారి విమర్శించారు. విజయవాడలో సీఎం జగన్‌పై శనివారం రాత్రి జరిగిన హత్యాయత్నాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆమె ముమ్మిడివరంలో విలేకర్లతో మాట్లాడుతూ ఐదేళ్ల జగనన్న పాలనను వేలెత్తి చూపించేందుకు వీలు లేక ప్రతిపక్షాలు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయన్నారు.